# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 289 | వరంగల్ | శనివారం, 22 ఆగస్టు 2026 | పేజీలు : 02


## సోమేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, శ్రీ సూక్త పూజా విధానం, విశేష నీరాజనాలు, మంత్రపుష్పం మరియు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సామూహిక వ్రతంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి, ఒకరికొకరు వాయినాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజులతో పాటు ఆలయ సిబ్బంది రమేష్, రాములు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కొండా చిచ్చు

## మంత్రి సురేఖకు వ్యతిరేకంగా సొంత పార్టీ ఎమ్మెల్యేల ప్రెస్ మీట్




**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రి కొండా సురేఖను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రెస్ మీట్ నిర్వహించి కొండా సుస్మిత,సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వేముల వీరేశం తొ పాటు పలువురు ఉన్నారు. సురేఖ కూతురు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు తనకు సంబంధం లేదని,అవి పూర్తిగా సుస్మిత వ్యక్తిగతమని సురేఖ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బాధ్యతగల రాష్ట్ర క్యాబినెట్లో ఉండి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వారు మండిపడ్డారు. తక్షణమే సురేఖను మంత్రివర్గంలో నుండి భర్త చేయాలని కోరారు. ముఖ్యమంత్రిపై సుస్మిత ఘాటుగా విమర్శలు చేయడం, సురేఖ తనకు సంబంధం లేదని చెప్పడం, ముఖ్యమంత్రి మద్దతుగా 18 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎమ్మెల్సీలు సమావేశం నిర్వహించడం కాంగ్రెస్ పార్టీలో పెనుచిచ్చుగా మారింది. ఈ పరిణామం ఎటువైపు దారి తీస్తుందోనని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు,మధుసూదన్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి,దొంతి మాధవరెడ్డి, మందుల సామెల్,వెడ్మ బొజ్జు,వేముల వీరేశం,బుయ్యని మనోహర్ రెడ్డి,కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,బత్తుల లక్ష్మా రెడ్డి,బాలు నాయక్,వీర్లపల్లి శంకర్,కుంభం అనిల్ కుమార్ రెడ్డి,చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య,బల్మూరి వెంకట్ తదితరులు ఉన్నారు.

### ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి

# అవినీతి జరగలేదు

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** జనగాం జిల్లా కొడకండ్ల మండలంలోని ఏడునుతుల గ్రామం లో ఐకేపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ నవోదయ వివో గ్రూప్ సభ్యురాలు మచ్చా యకమ్మ కోడలు మచ్చా స్వాతి గత వారంలో అవినీతి జరిగిందంటూ ఆరోపించారు. ఈ సందర్భంగా మచ్చ స్వాతి మాట్లాడుతూ నేను గ్రూప్ సభ్యురాలు కాదని మా ఆత్మమ్మ గ్రూప్ సభ్యురాలు అనీ మా అత్తమ్మ కు ఆరోగ్యం బాగాలేందున నేను వెళ్ళాను అనీ కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు. ఐకెపి సెంటర్ నిర్వహిస్తున్న సమయంలో బస్తాలు లెక్కపెట్టే క్రమంలో రాయి తగిలి కింద పడిపోవడం వలన నాకు గాయమై 15 రోజుల వరకు నేను ఇంటి వద్దనే రెస్టు తీసుకుని ఉండడం వలన లెక్కలు మిస్ అయ్యాయి పేర్కొన్నారు. అనుకుని తప్పుడు ఆరోపణలు చేశానని, మేము మా గ్రూప్ సభ్యులను కూర్చొని లెక్కలు చేసుకోవడం జరిగిందని ఎలాంటి అవినీతి జరగలేదని తెలిసింది అన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341